# డీఆర్‌టీ పోస్టులు భర్తీ చేయండి

## కేంద్రాన్ని కోరిన ఎంపీ గల్లా జయదేవ్

**ఈనాడు, దిల్లీ:** ఆంధ్రప్రదేశ్, తెలంగాణల్లో డెబిట్ రికవరీ ట్రైబ్యునల్ (డీఆర్‌టీ) పోస్టులు భర్తీ చేయాలని తెదేపా ఎంపీ గల్లా జయదేవ్ కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. హైదరాబాద్‌లో రెండు పోస్టులు, విశాఖపట్నంలో ఒక పోస్టు ఖాళీగా ఉన్నట్లు తెలిపారు. సోమవారం ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్, రికవరీ ఆఫ్ డెట్స్ లాస్, మిస్‌లీనియస్ ప్రొవిజన్స్ (సవరణ) బిల్లు-2016 చర్చలో గల్లా జయదేవ్ మాట్లాడారు. ఆర్థికశాఖ ప్రవేశపెట్టిన సవరణ బిల్లుని తెదేపా సమర్థిస్తోందన్నారు. రుణాల ఎగవేతదారులపై కఠినచర్యలకు ఈ బిల్లుతో అవకాశం ఉంటుందన్నారు. ఆర్‌డీడీబీ, ఎఫ్ఐ యాక్టులో ప్రిసైడింగ్ అధికారుల వయోపరిమితిని 65 ఏళ్లకు పెంచడం సరికాదన్నారు.